

సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమిలో కూల్చి వేయకుండా వదిలేసిన గెస్ట్‌హౌస్ నిర్మాణం..


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 7 జూన్ 2025 | పేజీలు 8


# గేటు కూల్చేసి..! గెస్ట్‌హౌస్‌కి వాయిదా..!

## రెవెన్యూ అధికారుల మొక్కుబడి చర్యలపై విమర్శలు..

- దుండిగల్ మండలం బౌరంపేట్ సర్వే నెంబర్. 166 లో గెస్ట్‌హౌస్ నిర్మాణం..
- 2 ఎకరాలకు కబ్జా స్కెచ్.. 30 గుంటల ప్రభుత్వ అసైన్డ్ భూమిలోక గెస్ట్‌హౌస్..
- రెవెన్యూ అధికారులు కనుసన్నల్లోనే అంటూ ఆరోపణలు..
- పత్రికల్లో వార్తలు వస్తేనే చర్యలు తీసుకునే స్థితిలో..! దుండిగల్ రెవెన్యూ అధికారులు..
- శుక్రవారం గేటును కూల్చేసిన అధికారులు.. గెస్ట్‌హౌస్‌పై చర్యలు వాయిదా..!

లినోటీసులిచ్చిన 400 గజాల్లోని అక్రమ షెడ్డునే..! ఏడాదిగా చర్యలు తీసుకోని దుండిగల్ తహశీల్దార్.. బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమి కబ్జాతో గెస్ట్‌హౌస్ నిర్మాణంలో తహశీల్దార్ ప్రమేయం లేదంటే నమ్మశక్యంగా లేదని సర్వత్రా స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. డి.పోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో కబ్జాలు.. తహశీల్దార్ కార్యాలయం ఎదుటే అక్రమంగా టిప్పర్‌లతో మట్టి నింపినా చోద్యం చూస్తున్నారే కానీ..! నేటికీ చర్యలు శూన్యం.. బౌరంపేట్ సర్వే నెం 166లో ఇప్పటికే తప్పుడు ఎన్‌వోసిలు ఇచ్చినట్టు సమాచారం.. కొత్తగా "ఈ బాబుగారి గెస్ట్‌హౌస్" నిర్మాణం స్పెషల్ అప్పీరియన్స్‌గా మారింది.. సోమవారానికి చర్యల వాయిదా అంటూ అధికారులు బుకాయించడం పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..

దుండిగల్, పెన్ పవర్, జూన్ 6:



166లో గేటును మాత్రం కూల్చారు..

-2లో

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి..

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం జగన్‌గూడా సదస్సులో పాల్గొన్న కలెక్టర్..
- భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి సదస్సులు వినియోగించుకోండి..
- కలెక్టర్ రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..
- సదస్సులో సమర్పించిన దరఖాస్తులను కలెక్టర్ గౌతమ్ స్వయంగా పరిశీలించారు..
- ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునే విధానానికి హెల్ప్‌డెస్క్ సహకరించాలని ఆదేశాలు..




-3 లో

# భూ కబ్జాలపై ఫిర్యాదులు అందితే..!
# తక్షణ చర్యలు చేపట్టండి..

## మల్లంపేట్ గ్రామ రెవెన్యూ సదస్సులో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- దుండిగల్ గండిమైసమ్మ మండలం మల్లంపేట్‌లో శుక్రవారం రెవెన్యూ సదస్సు..
- మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌తో పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి..
- రైతుల అర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని అధికారులకు సూచన..
- మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై దృష్టికి వస్తే తక్షణ చర్యలు తీసుకోవాలి..
- ప్రభుత్వ భూముల పరిరక్షణకై, పారదర్శకత తో పాటుపడాలని ఆదేశాలు..




-4 లో

# గేటు కూల్చేసి..! గెస్ట్‌హౌస్‌కి వాయిదా..!





## రైతులకు లేని స్వేచ్ఛ.. కబ్జాదారులకు ఎలా సాధ్యం..?

దుండిగల్ మండలం బౌరంపేట్ గ్రామ సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమిని, సుమారు 70 ఏళ్ళ క్రితం స్థానిక రైతులకు కేటాయించి, ప్రభుత్వం లావణ్య పట్టాలు జారీచేసింది.. ఇక్కడ హాస్యాస్పద విషయం ఏమిటంటే.. అసలైన రైతులు కాలు పెట్టాలంటేనే, కేసులు పెడతారేమోనని భయపడి పోతున్నారు.. కానీ కొందరు నడమంత్రపు సిరితో వచ్చిన రాజకీయ పదవులతో, తమ అనుచరులను కూడా కబ్జాల రంగంలోకి దింపుతున్నారు.. ప్రభుత్వ భూములు అంటే వాళ్ళ తాతల సొమ్ములెక్క కబ్జాలకు పాల్పడటం పరిపాటిగా మారింది.. బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో ఓ వ్యక్తి చుట్టూ ప్రహరీగోడ, దర్జాగా గేటు నిర్మాణం..! అందులో ఇంద్ర భవనం లాంటి గెస్ట్‌హౌస్ నిర్మాణం.. పేదలకు 60 గజాల ఇళ్ళు లేక ఏడుస్తుంటే..! కబ్జాదారులకు గెస్ట్‌హౌస్‌లు అవసరం వచ్చాయట..! ఇదంతా చోద్యం చూస్తున్న అధికారులకు ఏమి తెలియనట్టు, పత్రికల్లో వార్తలు వచ్చిన వెంటనే, తూ తూ మంత్రంగా మొక్కుబడి చర్యలతో మమా అనిపించడం దుండిగల్ రెవెన్యూ అధికారులకు వెన్నతో పెట్టిన విద్యగా తయారైంది..

## ఎవరిని ఉద్ధరించడానికి ఈ చర్యలు..?

బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భుమిలో సుమారు 30 గుంటలు ఆక్రమించి, నిర్మిస్తున్న గెస్ట్‌హౌస్ నిర్మాణంపై చర్యలకు వెళ్ళిన రెవెన్యూ అధికారులు.. గేటు కూల్చేసి వెనుదిరిగారు.. గెస్ట్‌హౌస్ నిర్మాణం కూల్చివేత కార్యక్రమం ఎల్లుండి సోమవారానికి వాయిదా వేసినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు.. దుండిగల్ రెవెన్యూ అధికారులకు ఇలాంటి పాక్షిక చర్యలు కొత్తేమికాదు.. బహుదూర్ పల్లిలో నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డుపై రెండు సార్లు పాక్షిక చర్యలే..!ఇప్పటికీ చర్యలు పెండింగ్‌లోనే ఉన్నాయి.. డి.పోచంపల్లి సర్వే నెం.120 లోనూ ఇదేతీరు.. బౌరంపేట్‌లోనూ రెవెన్యూ తీరు మారలేదు.. ఇప్పుడు 166 ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్ కూల్చివేత సాక్షాత్కరిస్తుంది.

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ గండిమైసమ్మ మండలంలో కబ్జాదారులకు ఉన్న సౌలభ్యం..అసైన్డ్ భూముల రైతులకు లేకపోవడం బాధాకరం.. తమ భూములకు పట్టా పాసు బుక్కులు ఇప్పించండి అంటూ,జిల్లా కలెక్టర్‌కి అర్జీ పెట్టుకున్నా, రైతును కనికరించని ప్రభుత్వ యంత్రాంగం..! అక్రమార్కులకు మాత్రం అవే అసైన్డ్, లావణ్య పట్టా భూములు, ఇలా ధారాదత్తం చేస్తున్నారు.. చివరికి బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు "పోరంబోకు" భూమిగా పేర్కొన్న అదే రెవెన్యూ కార్యాలయం నుండి.. 200 ఎకరాలకు, జిల్లా కలెక్టర్‌లే దగ్గరుండి ధరణీ రిజిస్ట్రేషన్‌లు
చేసిన సంగతి తెలిసిందే..! కాకులను కొట్టి గద్దలకు పంచి పెడుతున్న వైనాన్ని తలపిస్తుంది.. రైతుల నుండి గుంజుకున్న అసైన్డ్, లావణ్య పట్టా భూములను.. పథకం ప్రకారం కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారని బౌరంపేట్ "బాబుగారి" గెస్ట్‌హౌస్ నిర్మాణం ఒక ఉదాహరణ..

## ఈ సారి శ్రీ విశ్వ శాంతి మహా శక్తి గణపతి రూపం

### భక్తులకు దర్శనం ఇవ్వనున్న ఖైరతాబాద్ గణపతి

**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రముఖ ఖైరతాబాద్ గణపతి ఈ సారి శ్రీ విశ్వ శాంతి మహా శక్తి గణపతి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. గణపతి కి ఎడమ వైపు వైపులలిత త్రిపుర సుందరి, గజ్జలమ్మ అమ్మవారి విగ్రహాలు..కుడి వైపు లక్ష్మి పార్వతి విగ్రహాలు వుంటాయి. శుక్రవారం జరిగిన కర్ర పూజకు స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ హజరయ్యారు.
ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ 70 సంవత్సరాలనుండి ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయి. 71 సంవత్సరం సందర్బంగా జరుగుతున్న వేడుకలకు కూడా ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూసుకుంటాం. జాతీయ స్థాయి లో ఖైరతాబాద్ గణనాధుడు పేరు ప్రతిష్టలు వచ్చాయి. మాగంటి గోపినాథ్ త్వరగా కోలుకుని ఖైరతాబాద్ గణేష్ ను దర్శించుకోవాలని దేవుణ్ణి ప్రార్ధిస్తున్నాను. ప్రభుత్వం పోలీస్ శాఖ అన్ని విధాలుగా మాకు సపోర్ట్ చేసింది. మీడియా పాత్ర ఎప్పటికి మరచిపోలేము. ప్రతి ఒక్కరు ఈ సారి జరిగే ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు సపోర్ట్ గా ఉంటారని ఆశిస్తున్నానని అన్నారు..

## బక్రీద్ సందర్భంగా పశువులకు ఆరోగ్య పరీక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
బక్రీద్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. బొమ్మకల్ ప్రాంతంలోని రజ్వీ చమాన్ మరియు విజయనగర్ కాలనీలలో ఉన్న పశువధశాలలకు ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్లను తీసుకొని వెళ్లి, సుమారు 100 పశువులను ఆరోగ్య పరీక్షలు చేయించారు.
పరీక్షల అనంతరం, పశువుల ఆరోగ్యం, వయస్సు, మరియు ఇతర ఆరోగ్య పరిస్థితులను బట్టి వధకు అనుమతి ఉన్న వాటికి సంబంధించిన యజమానులకు వెరిఫికేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా, ముస్లిం మత పెద్దలతో పశువధలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనల గురించి క్లుప్తంగా వివరించారు. పశువులను వధించాలంటే తప్పనిసరిగా పశువధశాలల్లోనే వధించాలని వారిని కోరారు.
ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు, పోలీస్ సిబ్బంది, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ పోలీస్ పక్షాన పాల్గొన్న వారందరికీ ముందుగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని సిఐ ఏ. నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు.

- మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం జగన్‌గూడా సదస్సులో పాల్గొన్న కలెక్టర్..
- భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి సదస్సులు వినియోగించుకోండి..
- కలెక్టర్ రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..
- సదస్సులో సమర్పించిన దరఖాస్తులను కలెక్టర్ గౌతమ్ స్వయంగా పరిశీలించారు..
- ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునే విధానానికి హెల్ప్‌డెస్క్ సహకరించాలని ఆదేశాలు..



మూడు చింతలపల్లి మండలంలో రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్..

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి..

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..


రెవెన్యూ సదస్సులో దరఖాస్తు దారులతో మాట్లాడుతున్న కలెక్టర్..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 6: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు.. భూ భారతి రెవెన్యూ సదస్సుల పరిశీలనలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల అడిగి తెలుసుకున్నారు.. రెవెన్యూ సదస్సుకు వచ్చిన వారి దరఖాస్తులను కలెక్టర్ నేరుగా పరిశీలించి, వివరణాత్మకంగా వారికి సమాధానం ఇచ్చారు.. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతులు అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు..

### ప్రొఫార్మాలో దరఖాస్తు విధానాన్ని అవగాహన కల్పించాలి..

భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునే విధానాన్ని అవగాహన కల్పించి, సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నయా, లేవా అనే విషయాన్ని, ముందుగా అడిగి తెలుసుకుని, ధరణి పెండింగ్‌లో ఉంటే..! సంబంధిత ధరణి నెంబర్‌ను గుర్తించి ధరఖాస్తుపై వేసి, ఆన్‌లైన్‌లోనే వాటిని పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనుకూలంగా ఉన్న అర్జీలను వెంటనే, తహశల్దార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కూడా కలెక్టర్ పరిశీలించారు.. సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు... ఈ సదస్సులో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు ఎంఆర్వో నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు..





# భూ కబ్జాలపై ఫిర్యాదులు అందితే..!

# తక్షణ చర్యలు చేపట్టండి..

## మల్లంపేట్ గ్రామ రెవెన్యూ సదస్సులో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..






దుండిగల్ మండలం మల్లంపేట్ భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్..

- దుండిగల్ గండిమైసమ్మ మండలం మల్లంపేట్‌లో శుక్రవారం రెవెన్యూ సదస్సు..
- మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌తో పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి..
- రైతుల అర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని అధికారులకు సూచన..
- మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై దృష్టికి వస్తే తక్షణ చర్యలు తీసుకోవాలి..
- ప్రభుత్వ భూముల పరిరక్షణకై, పారదర్శకత తో పాటుపడాలని ఆదేశాలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 6:** రైతుల నుండి స్వీకరించిన ఆర్జీలను, ప్రభుత్వ నిర్ధేశించిన కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లు జతపరచే విధానాన్ని అవగాహన కల్పించాలని మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.. దరఖాస్తు చేసుకునే విధానంపై సలహాలు, సూచనలను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని ఆయన వివరించారు.. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా శుక్రవారం దుండిగల్ గండిమైసమ్మ మండలంలోని మల్లంపేట గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును మల్కాజిగిరి ఆర్డిఓ శ్యామ్‌ప్రకాష్‌తో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి, రైతులకు వివరించాలని అన్నారు.. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన గావించాలని అధికారులకు సూచించారు..ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు అధికారుల దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని




అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు.. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ తహాసీల్దారు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారంభానికి నోచుకోని... బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్.

**హైదరాబాద్ పెన్ పవర్:**అల్లూరి జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా అక్కడక్కడ గ్రామాల్లో సమాచార వ్యవస్థను తొరగాత్తిగా మెరుగు పరిచేందుకు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు, జిఓ సెల్ టవర్లు నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ఇవి ప్రారంభానికి నోచుకోక అలంకార ప్రాయంగా కొన్నిచోట్ల దర్శనమిస్తున్నాయి. కొల్లాపూటు పంచాయితీ కేంద్రంలో నాలుగు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న సంబంధిత అధికారులు మాత్రం స్పందించటం లేదు. సెల్ సాంకేతికలు లోపం వల్ల అయ్యా గ్రామాల వినియోగదారులు సమాచారం ఇతరులకు చేరవేయటం( లేదా) తెలుసుకోవడం కోసం కొండలు గుట్టలు ఎక్కవలసిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల రీఛార్జి డేటా వేసుకోవడం తప్ప దానివల్ల ఉపయోగం లేకుండ వృధాగా చేతి సొమ్ము పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అత్యవసర సమయంలో ఆసుపత్రికి108 కి సమాచారం చేరవయ్యాలన్న, సుదూర ప్రాంతాల్లో ఉన్న బంధువులకు సమాచారం చేరవేయాలన్న సాంకేతిక లోపం వల్ల తరచు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని సెల్ వినియోగదారులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొల్లాపూటు పంచాయితీ కేంద్రంలో ఉన్న నాలుగు టవర్లను ప్రారంభోత్సవం చేసి వినియోగదారులకు సెల్ సాంకేతికలు లోపం నుంచి కష్టాలను తొలగించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు

# బీడు భూములను సస్యశ్యామలం చేస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:**
పాలమూరు– రంగారెడ్డి ని పూర్తి చేసి, బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం బహిరంగ సభలో అయన మాట్లాడారు. టిఆర్ఎస్ పాలనలో నీళ్లు రాలేదు, నిధులు ఆవిరి అయ్యాయి. గత పాలకులు దొంగల్లా అందిన కాడికి దోచుకున్నారు, దయ్యాల వికాట్టహాసం చేస్తున్నారు.. వారికి ప్రజలపై ప్రేమ లేదని కుటుంబ సభ్యులే వాస్తవాలు వెల్లడిస్తున్నారు. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని అన్నారు. దేవకద్రలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అయన శంకుస్థాపనలు చేసారు.

# హెూండా కారులో మంటలు..ప్రయాణికులు క్షేమం



**హైదరాబాద్ పెన్ పవర్:** దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి పై హెూండా సివిక్ కార్ లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. హుటాహుటిన ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈనేపధ్యంలో కేబుల్ బ్రిడ్జిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

# టిటిడి ముఖ్య భద్రతాధికారిని కలిసిన జర్నలిస్ట్ నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల తిరుపతి దేవస్థానముల చీఫ్ విజిలెన్స్, సెక్యూరిటీ ఆఫీసర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మురళీ కృష్ణను ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నాయకులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపాల్, పరంధామ రెడ్డి, అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ మబ్బు నారాయణ రెడ్డి, తిరుచానూరు రవి తదితరులు శుక్రవారం కలిసి అభినందనలు తెలియజేసారు. తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడే విషయంలో జర్నలిస్టులు అందరూ మీకు సహకరిస్తారని, అదేవిధంగా స్థానిక సీనియర్ జర్నలిస్టుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అందరం కలిసి టీటీడీ ప్రతిష్టతను మరింత పెంపొందిస్తామని తెలియజేసారు.

# అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**
బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చే స్తామని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీ లు పనిచేస్తాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన మేధోమథన సదస్సు ముగింపు సభలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు ఈ సదస్సు ప్రాణం పోసిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమం కో సం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బా లికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు.ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు ర క్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీముల ను ఏర్పాటు చేస్తామన్నారు.అమ్మాయిలను వేధిస్తే సంఘ



బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హె చ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం పటిష్టమైన విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఊ యలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏ ర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమని, త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని సీతక్క తెలిపారు.

# బడిబాట ను విజయవంతం చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** బడిబాట కార్యక్రమం లో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

శుక్రవారం నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. శుక్రవారం నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో



నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు.

అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన

చేర్పించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**
యోగా వలన ఆరోగ్యం, మానసిక సమతుల్యత మెరుగుపడుతుందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.యోగాంధ్ర లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల మండలం నగరవనంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని ఆయన తెలిపారు. యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వికులు రూపకల్పన చేశారని ఆయన అన్నారు. దయనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యంగా,మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి కి ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని ఆయన తెలిపారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. యోగ పట్ల అనేక దేశాలు ఆకర్షితులై వారు యోగాను చేస్తూ వాటి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు.

## చీనాబ్ వంతెన, కత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుప్రారంబించిన్న ప్రధాని మోదీ



**హైదరాబాద్ పెన్ పవర్:**: లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమోట్ కాగా తాను డిమోట్ అయ్యానని జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. ప్రధాని మోదీతో వేదిక పంచుకున్న ఆయన జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా అంశాన్ని మరోసారి లేవనెత్తారు. శుక్రవారం చీనాబ్ వంతెన, కత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌తో సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. జమ్ముకశ్మీర్‌లోని అన్ని రైల్వే ప్రాజెక్టుల్లో ప్రధానితో అనుబంధం కలిగి ఉండటం తన అదృష్టమని అన్నారు.కాగా, మొదటిది అనంతనాగ్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం, రెండవది బనిహాల్ రైల్వే టన్నెల్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొన్నట్లు ఒమర్ అబ్దుల్లా గుర్తుచేశారు. '2014లో కాత్రా రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఇదే నలుగురు వ్యక్తులు ఇక్కడ ఉన్నారు. అప్పటి రైల్వే శాఖ సహాయ మంత్రి మనోజ్ సిన్హా, జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా పదోన్నతి పొందారు. అయితే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి కేంద్రపాలిత ప్రాంతం సీఎంగా నన్ను తగ్గించారు. కానీ మనకు తెలియకముందే పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తారు' అని అన్నారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న డిమాండ్‌ను మోదీ ముందు ఇలా ప్రస్తావించారు.

# రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కమల్ హాసన్

**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభ కు నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం తమిళనాడు సచివాలయంలో డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు.కాగా, ఇటీవలే చెన్నైలో నిర్వహించిన తన చిత్రం 'థగ్ లైఫ్' ఈవెంట్‌లో కన్నడ భాషపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దాంతో బుధవారం వేయాల్సిన రాజ్యసభ నామినేషన్‌ను కమల్ వాయిదా వేసుకున్నారు. సినిమా వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు అప్పట్లో తెలిపారు. అయితే, 'థగ్ లైఫ్' చిత్రం గురువారం విడుదల కావడంతో నేడు నామినేషన్ దాఖలు చేశారు. కమల్‌తో పాటు మరో ముగ్గురు డీఎంకే నేతలు రాజ్యసభకు నామినేషన్ వేశారు. సిట్టింగ్ ఎంపీ, సీనియర్ న్యాయవాది పి విల్సన్, రోకియా మాలిక్, మాజీ ఎమ్మెల్యే శివలింగం ఇవాళ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు.కాగా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి కమల్ హాసన్ పార్టీ మక్కల్ నీది మయ్యం పూర్తి మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాదు డీఎంకే తరపున ఆయన తమిళనాడులో ప్రచారం కూడా చేశారు. దాంతో ఆయన రాజ్యసభలో అడుగుపెట్టేందుకు డీఎంకే పూర్తి సహకారం అందించనుంది. జూన్ 19న జరిగే రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల్లో ఆయనను పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు ఎంఎన్ఎం గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఎంఎన్ఎం కమల్ హాసన్ పేరును ప్రతిపాదించగానే రాజ్యసభ సీటును ఆయనకు కేటాయిస్తున్నట్టు మిత్రపక్ష పార్టీ డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. 2024లో ఎంఎన్ఎం పార్టీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించి స్టాలిన్ ఈ కేటాయింపు చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, ప్రస్తుతం ఎంఎన్ఎం పార్టీకి శాసనసభ, పార్లమెంట్‌లో ఎలాంటి ప్రాతినిధ్యం లేదు.

# రేవంత్, ఉత్తమ్.. చంద్రబాబుకు దాసోహం అయ్యారు: హరీష్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:**
సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు.. ఎపి సిఎం చంద్రబాబుకు దాసోహం అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటుంటే.. ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా చంద్రబాబు ఇంటికి వెళ్ళి బజ్జీలు తిని వచ్చాడని.. అప్పటినుండి చంద్రబాబుకు ఎదురు చెప్పడం లేదని దుయ్యబట్టారు. కృష్ణా నది జలాల్లో మన వాటాలో ఉండే 65 టీఎంసిల నీళ్ళు వాడుకోకుండా.. ఆంధ్రాకు వదిలేస్తున్న చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని హరీష్ రావు మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు ఆడడంలో రేవంత్ రెడ్డిని మించి పోతున్నాడని ఎద్దేవా చేశారు.హరీశ్ రావు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడి సీఎం అయ్యాడు. నేను ఆయనకంటే కంటే తక్కువ అబద్ధాలు ఆడాను.. అందుకే సీఎం కాలేదు అనుకొని ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఎక్కువ అబద్ధాలు ఆడుతున్నాడు. ఉత్తమ్ ని మీడియా వాళ్లు గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి అడిగితే నేను ఇంక ప్రిపేర్



అయ్యి రాలేదు అంటున్నాడు. గతంలో కూడా అసెంబ్లీలో ఇలాగే ప్రిపేర్ అయ్యి రాలేదు అన్నాడు. నీటిపారాదుల శాఖ మంత్రిగా ఇంత అసమర్ధతగా ఉంటారా?. కేబినెట్ మీటింగ్ లో బనకచర్ల ప్రాజెక్టు గురించి ఎందుకు మాట్లాడలేదు?. చంద్రబాబు గోదావరి నీళ్లు అక్రమంగా తరలించుకపోతుంటే సుప్రీం కోర్టుకు వెళ్లి ఆపే బాధ్యత మీకు లేదా?. రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్ లో ప్రధాన మంత్రిని ఎందుకు ప్రశ్నించలేదు?" అని నిలదీశారు.

# ఈ నెల 8 ,9 వ తేదీలలో చేప మందు ప్రసాదం పంపిణీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ నెల 8 ,9 వ తేదీలలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో చేప మందు ప్రసాదం పంపిణీ చేయబోతున్నట్లు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు శుక్రవారం హ్గంది భవన్ లో మీడియా సమావేశం లో ,మాట్లాడుతూలి గత 175 సంవత్సరాల నుంచి ఉబ్బసంతో బాధపడుతున్న వారికి చేప మందు ప్రసాదం బత్తిని కుటుంబ సభ్యుల ద్వారా ఇవ్వడం జరుగుతుందిలి చేప మందు ప్రసాదాన్ని ప్రత్యేక ప్రణాళిక తో గతంలో కంటే ఎక్కువ క్యూ లైన్లు ఏర్పాటు చేసిన వివిధ సంస్థల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తిలిపారు. గతంలో 32 క్యూ లైన్లు ఉంటే ..ప్రస్తుతం 42 క్యూ లైన్లు ఏర్పాటు చేశామని,అధికారులను సమన్వయం చేసి ఫిషరీస్ డిపార్ట్ మెంట్ ద్వారా లక్షకు పైగా చేప పిల్లల ప్రసాదం పంపిణీ చేయబోతున్నామన్నారు.గౌరవ స్పీకర్ గడ్డం

ప్రసాద్ చేతుల మీదుగా చేప ప్రసాదం మందు పంపిణీచేస్తున్నామని, టీ పిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సి మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. ఏ కోశానా సమస్యలు తలెత్తకుండా చేప మందు ప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చేప మందు ప్రసాదం కోసం బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక ,జమ్మూ కాశ్మీర్తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక సదుపాయం ఏర్పాటు చేశామని, ఎంతమంది వచ్చిన చేప మందు ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో హాజరై చేప మందు ప్రసాదం వినియోగించుకోవాలని మెట్టు సాయికుమార్ విజ్ఞప్తి చేసారు.చేప మందు ప్రసాదం కోసం సమయనుసారం ప్రత్యేక టోకెన్లు ఇస్తున్నామన్నారు.

# భారత్ లో 5 వేలు దాటిన కరోనా కేసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో క్రమంగా మహమ్మారి కరోనా కేసులు పెరుగుతున్నాయి. తాజాగా ఇండియాలో కోవిడ్ కేసులు 5000 దాటాయి. గత 24 గంటల్లో కొత్తగా 500 కరోనా కేసులు, నాలుగు మరణాలు సంభవించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. దీంతో దేశవ్యాప్తంగా కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 5364కు చేరుకున్నాయి.అత్యధికంగా కేరళలో యాక్టివ్ కేసులు 1679కు చేరుకున్నాయి. తరువాత గుజరాత్ (615), పశ్చిమ బెంగాల్ (596), ఢిల్లీ(592) ఉన్నాయి. గత 24 గంటల్లో కేరళలో రెండు మరణాలు సంభవించగా, కర్ణాటక, పంజాబ్‌లో ఒక్కొక్కరు మరణించారు. గత 24 గంటల్లో 764 మంది కరోనా బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. కోవిడ్ కేసుల పెరుగుదల నేపథ్యంలో, ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది.

# టిటిడి ముఖ్య భద్రతాధికారిని కలిసిన జర్నలిస్ట్ నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల తిరుపతి దేవస్థానముల చీఫ్ విజిలెన్స్, సెక్యూరిటీ ఆఫిసర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మురళీ కృష్ణను ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నాయకులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపాల్, పరంధామ రెడ్డి, అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ మబ్బు నారాయణ రెడ్డి, తిరుచానూరు రవి తదితరులు శుక్రవారం కలిసి అభినందనలు తెలియజేసారు. తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడే విషయంలో జర్నలిస్టులు అందరూ మీకు సహకరిస్తారని, అదేవిధంగా స్థానిక సీనియర్ జర్నలిస్టుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అందరం కలిసి టీటీడీ ప్రతిష్టతను మరింత పెంపొందిస్తామని తెలియజేసారు.

# డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య చెడిన స్నేహబంధం

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య స్నేహబంధం చెడింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవల డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అదేసమయంలో మస్క్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మస్క్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది.ఆయన సంస్థ టెస్లా షేర్లు భారీగా పతనమయ్యాయి గురువారం నాటి ట్రేడింగ్‌లో టెస్లా షేర్లు ఏకంగా 14శాతం పతనమయ్యాయి. దాదాపు 152 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.13 లక్షల కోట్లన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ మార్క్‌ను కోల్పోయి 916 బిలియన్ డాలర్లకు పడిపోయింది. టెస్లా సంపద ఒక్క రోజులోనే ఈ స్థాయిలో తరిగిపోవడం సంస్థ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం.అమెరికన్లకు పన్ను తగ్గించేందుకు బిగ్ ట్యాక్స్ బ్రేక్ బిల్లును ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చింది.

# మతసామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండగను నిర్వహించుకోవాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**బక్రీదు (ఈదుల్ అజ్ హా) పండగను మతసామరస్యానికి ప్రతీకగా కుల, మతాలకు అతీతంగా సోదరభావంతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముస్లిం సోదరులకు బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పండగ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పండగ భక్తికి ప్రతీకని, పండగను ముస్లిం సోదరులు మతసామరస్యంను పాటిస్తూ, శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత పోలీసు అధికారులు ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని మసీదుల వద్దకు బక్రీదు పండగ సందర్భంగా ముస్లిం సోదరులు సందర్శించి, ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టే అవకాశం ఉన్నందున మసీదుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు



చేయాలన్నారు. ముఖ్యమైన మసీదుల వద్ద డ్రోన్స్, సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ పోలీసు స్టేషను పరిధిలోని మసీదులను కవర్ చేస్తూ పెట్రోలింగు నిర్వహించే విధంగా భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు, ఇతర వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగు చేసుకోవాలన్నారు. మతసామరస్యానికి ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతీ ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటిస్తూ, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ముస్లిం-హిందువుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులు లేదా వస్తువులు కనబడితే సమాచారాన్ని డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు అందించాలని

ప్రజలకు జిల్లా ఎస్పీ నకుల్ జిందల్ పిలుపునిచ్చారు. బక్రీద్ పండగ ప్రశాంతయుతంగా ముగిసే విధంగా భద్రత చర్యలు చేపట్టాలని, భద్రత ఏర్పాట్లను సంబంధిత డీఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు

# గంధమల్ల రిజర్వాయర్ పనులకు రేవంత్ రెడ్డి సిఎం శంకుస్థాపన




- తిరుమల లాగా యాదగిరి గుట్ట ఆలయాన్ని అభివృద్ధి
- యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**
బీతిరుమల దేవస్థానం లాగా యాదగిరి గుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాంమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో యాదాద్రిగా మార్చారని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామని అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో కలిసి శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో సిఎం రేవంత్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆలేరు రైతుల కల నేరవేర్చేందుకు గంధమల్ల రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేశారు. దాంతోపాటు జిల్లాలో రూ.15 వందల కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభించారు.అనంతరం తిర్మలాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని తెలిపారు. గంధమల్లను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేకపోయిందని ప్రశ్నించారు. మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని సిఎం అన్నారు. సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ప్రశ్నించారు. “ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదు.. గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నాం” అని సిఎం రేవంత్ అన్నారు.

## జీజీహెచ్ ను తనిఖీ చేసిన కలెక్టర్ర

**హైదరాబాద్ పెన్ పవర్:**ఒంగోలు జీజీహెచ్ ను కలెక్టర్ తమీమ్ అన్సారియా సందర్శించారు.ఆసుపత్రిలో ఎంఎన్సీయూ, ఎస్ఎన్సీయూ ను తనిఖీ చేశారు. జరుగుతున్న పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ... వైద్య సేవల్లో విఘాతం లేకుండా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రకాశం జిల్లాలో ప్రశాంతంగా డీఎస్సీ పరీక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రకాశం జిల్లాలో మెగా డిఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఒంగోలులో మెగా డిఎస్సీ పరీక్ష జరుగుతున్న బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. కేంద్రంలో పరీక్ష జరగుతున్న తీరుతెన్నులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 8కేంద్రాల్లో మెగా డిఎస్సీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా పరీక్ష జరుగుతుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక డిపార్ట్ మెంటల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు.

## యోగాతో ఆరోగ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**యోగా వలన ఆరోగ్యం, మానసిక సమతుల్యత మెరుగుపడుతుందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.యోగాంధ్ర లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల మండలం నగరవనంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని ఆయన తెలిపారు. యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వీకులు రూపకల్పన చేశారని ఆయన అన్నారు. దయనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యంగా,మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి కి ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని ఆయన తెలిపారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. యోగ పట్ల అనేక దేశాలు ఆకర్షితులై వారు యోగాను చేస్తూ వాటి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు.

## క్రెడిల్ బేబి సెంటర్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాకుళం నగరంలోని శిశుగృహం, బాలసదనంలో ఏర్పాటు చేసిన క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్, సిక్‌రూమ్, రెండు పోషణ వాటికలు, మరమ్మతుల అనంతరం పూర్తయిన సుందరీకరణ పనులను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్, మహిళా, శిశు అభివృద్ధి శాఖ పీడీ బీ. శాంతిశ్రీ, డీసీపీవో రమణ, మోడల్ ఆఫీసర్ పుణ్యవతి, శిశుగృహ మేనేజర్ నరేష్, ఐసిపీఎస్, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, దాసునాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చైల్డెన్ హోమ్‌లో పిల్లలతో ముచ్చటించి, వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. వారితో సన్నిహితంగా మమేకమై వారి అవసరాలు తెలుసుకున్నారు. అనంతరం శిశుగృహ అభివృద్ధికి కృషి చేసిన జిల్లా కలెక్టర్, శాఖాధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

# జూన్ 07 నుండి 11 తేదీ వరకు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు జూన్ 07 నుండి 11వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగనున్నాయి.

ఈ ఉత్సవాల్లో శ్రీ అలమేలు మంగమ్మ పద్మసరోవర తీరంలో పాంచరాత్ర ఆగమపూజలు అందుకుని భక్తులను అనుగ్రహిస్తారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి జ్యేష్ఠశుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు రమణీయంగా తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తిప్పలు, సంసార దుఃఖాలు తొలగి, మోక్షం సిద్ధిస్తుంది. పద్మసరస్సులో బంగారు పద్మం నుండి ఆవిర్భవించిన అలమేలు మంగ జీవకోటికి మాతృమూర్తిగా మారి భవజలధిలో మునిగిపోకుండా రక్షించి, సర్వసౌఖ్యాలు ప్రసాదిస్తారని తెప్పోత్సవాల అంతరార్థం.జూన్ 07వ తేదీ మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి, రెండో రోజు శ్రీ సుందరరాజస్వామి, చివరి మూడు రోజులు శ్రీ పద్మావతి అమ్మవారు తెప్పలపై విహరిస్తారు.తెప్పోత్సవాల్లో భాగంగా జూన్ 07వ తేదీ రాత్రి 7.30 %-% 8.30 గం.ల మధ్య



శ్రీకృష్ణ స్వామివారు,
జూన్ 08వ తేదీన శ్రీ సుందరరాజస్వామి వారు, జూన్ 09వ తేదీన శ్రీ పద్మావతీ అమ్మవారు నాలుగు మాడ వీధులలో విహరించనున్నారు.
జూన్ 10వ తేదీ రాత్రి 8.30 %-% 10.00 గం.ల మధ్య గజ వాహనంపై,
11 తేదీ రాత్రి 8.30 %-% 10.00 గం.ల వరకు గరుడ వాహనంపై అమ్మవారు భక్తులను ఆశీర్వదించనున్నారు.
జూన్ 14న ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ మాడ వీధులలో గజ వాహనంపై అమ్మవారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

**ఆర్జితసేవలు రద్దు :**
తెప్పోత్సవాల కారణంగా తిరుచానూరు అమ్మవారి ఆలయంలో ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను రద్దు చేశారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

# నీట్-పీజీ-2025 పరీక్షను వాయిదాకు సుప్రీం కోర్టు ఆమోదం

**హైదరాబాద్ పెన్ పవర్:**
నీట్-పీజీ-2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది.నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ ఇటీవలే సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌బీఈఎంఎస్ అభ్యర్థనను తిరస్కరించింది. పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. అందుకే ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. ఈ క్రమంలో ఈ నెల 15న జరగవలసిన నీట్-పీజీ, 2025ను వాయిదా వేస్తున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ మూడు రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే.మే 30న సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాల మేరకు తమ టెక్నాలజీ భాగస్వామి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ఱజూ%) లిమిటెడ్ సాధ్యమైనంత త్వరగా పరీక్షను నిర్వహించడానికి అనువైన తేదీగా ఆగస్టు 3ని నిర్ణయించిందని, ఈ తేదీన పరీక్షను నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని ఎన్‌బీఈ సుప్రీంకోర్టును కోరింది. రెండు షిఫ్టుల్లో కాకుండా ఒకేషిఫ్టులో పరీక్షను నిర్వహించాలని సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాలకు
అనుగుణంగా జూన్ 15న నిర్వహించాల్సిన నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసినట్లు ఎన్‌బీఈ తెలిపింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. నీట్ పీజీ-2025 పరీక్ష ద్వారా ఎంఎస్ కోర్సులో 12,690, ఎండీ కోర్సులోని 24,360, పీజీ డిప్లొమా కోర్సులోని 922 సీట్లను భర్తీ చేయనున్నారు.

# ప్రభుత్వంకు కృతజ్ఞతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర కేబినెట్ నిర్ణయాల పట్ల తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు,పెన్షనర్ల డిమాండ్లపై స్పందించిన ముఖ్యమంత్రి రెవెన్యూ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కు,త్రి సభ్య కమిటీ అధికారులకు ధన్యవాదాలు
తెలిపారు.ఉద్యోగులకు,పెన్షనర్లకు 2 డి.ఏ లు ఒకటి తక్షణమే,రెండోది 6మాసాల్లో ఇవ్వనుందన్నారు.ఇదే కాకుండా ఉద్యోగుల,పెన్షనర్ల పెండింగ్ బిల్లుల కోసం ప్రతి నెలా రూ.700 కోట్లకు తక్కువ కాకుండా క్లియర్ చేసేందుకు అంగీకారాన్ని తెలిపిందన్నారు.ఉద్యోగుల,పెన్షనర్ల హెల్త్ స్కీం కోసం ట్రస్టు ను ఏర్పాటు చేయాలనే టీ.ఈ.జేఏసీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని,ఆ మేరకు మెరుగైన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించారన్నారు.ఎన్నికల సమయంలో బదిలీ అయిన అధికారులను,తిరిగి సొంత జిల్లాలకు బదిలీలకు ఒప్పుకున్నారన్నారు.పెన్షనర్ల పెండింగ్ ప్రయోజనాల ను ముందస్తుగా వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ను కోరారు.ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.అశోక్ రావు,కే.సత్యనారాయణ,నారాయణ,పబ్బా శివానందం,రాజ్ మోహన్,బి.రాజేశ్వర్, వి.ప్రభాకర్ రావు,దేవేందర్ రావు,విజయ లక్ష్మి,కరుణ తదితరులు పాల్గొన్నారు.